అక్షర దర్బార్
www.aksharadarbar.com
voice of the people
వెల ₹5
శుక్రవారం 07, మార్చి 2025 | సంపుటి :02 | సంచిక :26 | పేజీలు :04

## గుప్తనిధుల తవ్వకానికి యత్నం



- ఐదుగురి అరెస్టు.. ఒకరు పరారీ
- డిజిటల్ మెటల్ డిటెక్టర్ పరికరాలు స్వాధీనం

02

## రేపు హన్మకొండకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి

- జాతీయ లోక్ అదాలత్‌కు ముఖ్య అతిథిగా సుజోయ్ పాల్
- ఏర్పాట్లలో అధికార యంత్రాంగం





- నగరంలోనే ఇటీవల నాలుగు హత్యలు
- గ్రేటర్ పరిధిలో మితిమీరిన హత్యాయత్నాలు, చైన్‌స్నాచింగ్‌లు
- పోలీస్ బాస్ పనితీరు వైపే అన్ని వేళ్లు
- అంబర్ కిషోర్ ఝూ అడ్మినిస్ట్రేషన్‌పై విమర్శలు !
- సీపీ ట్రాన్స్‌ఫర్‌పై డిపార్ట్‌మెంట్‌లో చర్చ
- భూపాలపల్లి జిల్లాలోనూ ఆఫీసర్లపై వేటుకు అవకాశం !
- రాజలింగమూర్తి హత్య కేసు నేపథ్యంలో త్వరలోనే యాక్షన్‌కు ఛాన్స్ !

# బాస్ బదిలీకి అవే కారణాలా?

03

### ఉమ్మడి జిల్లాలో సంచలనం సృష్టించిన ఇన్సిడెంట్లు

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ బదిలీపై పోలీస్‌శాఖలో తీవ్ర చర్చ జరుగుతోంది. రాష్ట్రవ్యాప్తంగా బదిలీల్లో భాగంగా ఆయన్ను రామగుండం సీపీగా ట్రాన్స్‌ఫర్ చేశారు. వరంగల్ కొత్త సీపీగా సన్ ప్రీత్ సింగ్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అయితే.. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇటీవల వరుస ఘటనలే అంబర్ కిషోర్ ఝూ బదిలీకి కారణం అని తెలుస్తున్నది. కొంతకాలంగా కమిషనరేట్ పరిధిలో వరుస హత్యలు, హత్యాయత్నాలు, చైన్ స్నాచింగ్‌లు పెరిగిపోతున్నాయి. నగరం నడిబొడ్డున మూడు మర్డర్‌లు జరిగాయి. రాయపర్తిలో బ్యాంక్ చోరీలాంటి మరికొన్ని సంఘటనలు పోలీసుల నిఘా వైఫల్యాన్ని బయటపెట్టాయి. ఇటీవల భట్టుపల్లి వద్ద యువ వైద్యుడి హత్య సంచలనం రేపింది. దాడి సమాచారం అందిన వెంటనే స్పందించలేదని, పోలీసుల నిర్లక్ష్యం కారణంగానే డాక్టర్ ప్రాణాలు కోల్పోయాడన్న విమర్శలు వెల్లువెత్తాయి. వరుసగా జరుగుతున్న ఘటనలన్నీ పోలీసుల పని తీరుకు సవాల్‌గా మారాయి. ముఖ్యంగా సీపీ అంబర్ కిషోర్ ఝూ పనితీరును వేలెత్తి ఎత్తి చూపాయి. ఈక్రమంలోనే బదిలీవేటు పడిందని డిపార్ట్‌మెంట్‌లో డిస్కషన్ నడుస్తోంది. మరోపక్క రాష్ట్రవ్యాప్తంగా ప్రకంపనలు రేపిన భూపాలపల్లి జిల్లా కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త నాగవెల్లి రాజలింగమూర్తి హత్య కేసులోనూ కొందరు పోలీస్ ఆఫీసర్లపై వేటు ఖాయమనే టాక్ వినిపిస్తోంది. - అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

## వరంగల్ సీపీగా సన్ ప్రీత్ సింగ్

2011 బ్యాచ్ ఐపీఎస్‌కు ప్రమోషన్..

03



- గతంలో ఉమ్మడి జిల్లాలో విధులు
- ములుగు ఏఎస్పీగా, వరంగల్ రూరల్ ఓఎస్‌డీగా కీలక బాధ్యతలు
- రామగుండం సీపీగా అంబర్ కిషోర్ ట్రాన్స్‌ఫర్

# ఆడబిడ్డలకు రేవంత్ కానుక


### రేపు ఇందిరా మహిళా శక్తి బస్సులు ప్రారంభం

మొత్తం 600 బస్సులు.. మొదటి దశలో 150..

మహిళా సంఘాల ద్వారా అద్దె ప్రాతిపాదికన ఒప్పందం

- రేపు ప్రారంభించనున్న ముఖ్యమంత్రి, మంత్రులు
- పైలెట్ ప్రాజెక్టుగా ఉమ్మడి వరంగల్‌తో పాటు మరో మూడు జిల్లాలు
- మహిళా సాధికారత దిశగా సర్కార్ మరో ముందడుగు
- ఆర్టీసీ ఉద్యోగులకు 2.5 శాతం డీఏ ప్రకటన
- మహిళా దినోత్సం నుంచి అమలు..

02



# ఏప్రిల్ 27న వరంగల్‌లో భారీ బహిరంగ సభ



- బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయం
- పార్టీ ముఖ్య నేతలతో ఫాంహౌస్‌లో సమావేశం
- సంస్థాగత నిర్మాణం, రజతోత్సవ వేడుకలపై కీలక చర్చలు
- సభా స్థలాన్ని పరిశీలించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

04

## ఆడబిడ్డలకు
# రేవంత్ కానుక

## రేపు ఇందిరా మహిళా శక్తి బస్సులు ప్రారంభం

- మొత్తం 600 బస్సులు.. మొదటి దశలో 150..
- మహిళా సంఘాల ద్వారా అద్దె ప్రాతిపాదికన ఒప్పందం
- రేపు ప్రారంభించనున్న ముఖ్యమంత్రి, మంత్రులు
- పైలెట్ ప్రాజెక్టుగా ఉమ్మ డి వరంగల్‌తో పాటు మరో మూడు జిల్లాలు
- మహిళా సాధికారత దిశగా సర్కార్ మరో ముందడుగు
- ఆర్టీసీ ఉద్యోగులకు 2.5 శాతం డీఏ ప్రకటన
- మహిళా దినోత్సం నుంచి అమలు..




అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి: మహిళా సాధికారత దిశగా తెలంగాణ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా వివిధ పథకాలు అమలు చేస్తోంది. అందులో భాగంగా శనివారం (రేపు) మహిళా దినోత్సవం సందర్భంగా ఇందిరా మహిళా శక్తి ద్వారా మొత్తం 600 బస్సులు మహిళా సమైక్య సంఘాల ద్వారా ఆర్టీసీతో అద్దె ప్రాతి పదికన ఒప్పందం జరగనుంది. మొదటి దశలో 150 బస్సులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఇందిరా మహిళా శక్తి బస్సులు మొదటి దశలో 150 మండలాల్లో ప్రతి మండలానికి ఒక మండల మహిళా సమైక్య సంఘం ద్వారా ఒక బస్సు రేపు ప్రారంభం కానుంది. ఈ పైలెట్ ప్రాజెక్టు కోసం పాత ఉమ్మ డి జిల్లాలైన వరంగల్, ఖమ్మ ం, కరీంనగర్, మహబూబ్‌నగర్‌ను ఎంపిక చేసి మహిళా సంఘాలను భాగస్వామ్యం చేశారు. మండల మహిళా సమైక్యల ద్వారా కొనుగోలు చేసిన ఇందిరా మహిళా ఆర్టీసీ బస్సుల ద్వారా బస్సుల డిమాండ్ తగ్గడంతోపాటు ప్రయాణికులకు ఉపశమనం కలగనుంది. మహిళా ప్రయాణి కులకు ఇబ్బందులు తొలుగుతాయని ప్రభుత్వం భావిస్తోంది.

**పొన్నం ఆలోచన..**

రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మదిలో నుంచి వచ్చిన ఆలోచన మహిళా దినోత్సవం సందర్భంగా అమలులోకి రానుంది. మహాలక్ష్మి పథకం ప్రారంభించిన తరవాత ఇప్పటి వరకు 150 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారు. దాదాపు రూ.5 వేల కోట్ల విలువైన ప్రయాణాన్ని మహిళలు ఉచితంగా చేసినట్లు ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. మహాలక్ష్మి పథకం ప్రారంభం తరవాత మహిళా ప్రయాణికుల సంఖ్య దాదాపు ప్రతి రోజూ 14 లక్షలు అదనంగా పెరిగింది. దీని వల్ల ఉద్యోగులపై పని ఒత్తిడి పెరిగిన వారు నిరంతరం శ్రమించాల్సి వస్తోంది.

**దేశంలో ఎక్కడాలేని విధంగా..**

రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారత దిశగా అడుగులు వేస్తుంది. మహిళా ప్రయాణికులు అదనంగా పెరగడంతో ఆర్టీసీ బస్సుల డిమాండ్ పెరిగింది. మహిళా సమైక్య సంఘాలతో బస్సులు కొనిపించి ఆర్టీసీలో అద్దె ప్రాతిపదికన బస్సులు పెట్టించి మహిళలు ఆదాయాన్ని అర్జించాలని భావించిన మంత్రి పొన్నం, పంచాయతీ రాజ్ మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కతోపాటు అధికారులతో పలుమార్లు చర్చించారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా మొదటిసారి మహిళా సంఘాల చేత ఆర్టీసీ బస్సులు అద్దె ప్రాతిపదికన పెట్టి బస్సులకు యజమానులను చేస్తూ మహిళా సాధికారత దిశగా తెలంగాణ ప్రభుత్వం అడుగులు వేస్తోంది.

**ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వం గుడ్‌న్యూస్**

తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం పండగలాంటి వార్త చెప్పింది. ఆర్టీసీ ఉద్యోగులకు డీఏ పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 2.5 శాతం డీఏ ప్రకటించారు రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్. ఈమేరకు ఈరోజు (శుక్రవారం) ఉత్తర్వులు జారీ అయ్యాయి. డీఏ ప్రకటనతో ప్రతినెల ఆర్టీసీపై రూ.3.6 కోట్లు అదనపు భారం పడనుంది. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న డీఏలు తక్షణమే చెల్లించేందుకు కూడా సర్కార్ నిర్ణయం తీసుకుంది. డీఏల పెంపుతో 30 వేల మంది ఆర్టీసీ ఉద్యోగులకు లబ్ది చేకూరుస్తున్నట్లు మంత్రి వెల్లడించారు.

## అన్ని రంగాల్లో మహిళలు ముందంజ

### ఎంపీపీఎస్ ఆత్మకూరు (గొల్లవాడ) పాఠశాలలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

అక్షర దర్బార్,ఆత్మకూర్: ఒకనాడు వంటింటికే పరిమితమైన మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నారని ఎంపీపీ ఎస్ ఆత్మకూర్ (గొల్లవాడ )పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెండెం రాజు అన్నారు. శుక్రవారం మహిళలు పని చేయని రంగం లేదు అని అన్నారు. చివరికి అంతరిక్షంలో కూడా మహిళలు అడుగుపెట్టారని, మహిళా శక్తి అభివృద్ధి చెందినప్పుడు సమాజం కూడా అభివృద్ధి చెందుతుందని అన్నారు. మన దేశ ప్రథమ పౌరురాలు కూడా మహిళ అని, ఈరోజు మహిళలు అన్ని రంగాల్లో ధైర్యంగా దూసుకుపోతున్నారని ఉన్నారు. ఈ సందర్భంగా పాఠశాల మహిళా ఉపాధ్యాయులను, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలను, మధ్యాహ్న భోజనం కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు పుష్పలత, ఉపాధ్యాయుల నరసింహస్వామి, కిరణ్ కుమార్ అంగన్వాడీ కార్యకర్తలు దేవమ్మ , వాణి ఆయాలు సరోజనమ్మ , మధ్యాహ్న భోజన కార్మికురాలు, కృష్ణవేణి పాల్గొన్నారు.





## సెక్యూరిటీ గార్డు కుటుంబానికి పరామర్శ

అక్షర దర్బార్, పరకాల : ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ప్రభుత్వ హస్పటల్ సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న వైనాల గోపి కుమారుడు వైనాల లక్కీ కుటుంబాన్ని శుక్రవారం పరకాల ప్రభుత్వ హస్పటల్ సూపరింటెండెంట్ గౌతమ్ చౌహన్, ఆర్ఎంఓ బాలకృష్ణ పరామర్శించారు. హాస్పటల్ సిబ్బందితో కలిసి వారి కుటుంబానికి రూ.20 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ డాక్టర్లు మహేష్, రఘు, ప్రకాష్ , స్టాఫ్ నర్స్ రమాదేవి, దుర్గా లోకేశ్వరి, శారద, మనమ్మ , సిబ్బంది పాల్గొన్నారు.



## మందు పార్టీ ఎఫెక్ట్

- హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ సస్పెన్షన్
- ఉత్తర్వులు జారీచేసిన మల్టీజోన్ ఐజీ చంద్రశేఖర్ రెడ్డి



అక్షర దర్బార్, తొర్రూరు : పెద్దవంగర పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ రాజారాం, కానిస్టేబుల్ సుధాకర్ ను క్రమశిక్షణ చర్యల్లో భాగంగా సస్పెండ్ చేస్తూ మల్టీజోన్ ఐజీ చంద్రశేఖర్ రెడ్డి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. పోలీస్ స్టేషన్ పై విశ్రాంతి గదిలో ఇద్దరు బయటి వ్యక్తులతో కలిసి మందు తాగినట్లు సోషల్ మీడియాలో వీడియోలు వైరల్ అయ్యాయి. ఈ ఘటనపై విచారణ జరిపి హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ పై మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ రిపోర్ట్ పంపించడంతో ఇద్దరిని సస్పెండ్ చేశారు.

## ఖాతాదారులకు సైబర్ క్రైమ్స్ పట్ల
# అవగాహన కల్పించాలి

అక్షర దర్బార్, మహబూబాబాద్ : మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ కాన్ఫరెన్స్ హాల్ లో శుక్రవారం బ్యాంకర్స్ తో సైబర్ మోసాలపై, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ తిరుపతి రావు మాట్లాడుతూ.. సమాజంలో సైబర్ నేరాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని అన్నారు. బ్యాంక్ ఉద్యోగస్తులు కూడా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో




మహబూబాబాద్ టౌన్ సీఐ దేవేందర్, రూరల్ సీఐ సర్వయ్య, బయ్యారం సీఐ రవి, డోర్నకల్ సీఐ రాజేష్, బ్యాంకు ఉద్యోగులు పాల్గొన్నారు.

# వరంగల్ సీపీగా సన్‌ప్రీత్ సింగ్

## 2011 బ్యాచ్ ఐపీఎస్‌కు ప్రమోషన్..




సన్ ప్రీత్ సింగ్

- గతంలో ఉమ్మడి జిల్లాలో విధులు
- ములుగు ఏఎస్పీగా, వరంగల్ రూరల్ ఓఎస్‌డీగా కీలక బాధ్యతలు
- రామగుండం సీపీగా అంబర్ కిషోర్ ట్రాన్స్‌ఫర్
- వరంగల్ క్రైమ్ డీసీపీగా బి.జనార్ధన్
- ఈస్ట్ జోన్ డీసీపీగా అంకిత్ కుమార్
- వీరిద్దరికీ జిల్లాతో అనుబంధం
- రాష్ట్రంలో 23 మంది ఐపీఎస్ అధికారుల బదిలీ
- ఉత్తర్వులు జారీ చేసిన సీఎస్ శాంతికుమారి



అక్షరదర్బార్, వరంగల్: ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం 23 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేసింది. శుక్రవారం సీఎస్ శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ అయిన అధికారుల్లో ఒక అడిషనల్ డీజీ, ఇద్దరు ఐజీలు, ఇద్దరు డిఐజీలు, ఇద్దరు నాన్ క్యాడర్ ఎస్పీలు ఉన్నారు. మిగిలిన 14 మంది ఎస్పీలకు స్థానచలనం కల్పించారు. కాగా.. వరంగల్ నూతన పోలీస్ కమిషనర్‌గా సన్ ప్రీత్ సింగ్‌ను నియమించారు. ప్రస్తుతం సూర్యాపేట ఎస్పీగా విధులు నిర్వహిస్తున్న సన్ ప్రీత్ .. 2011 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందినవారు. ప్రస్తుత పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ రామగుండం పోలీస్ కమిషనర్‌గా బదిలీ అయ్యారు.

### జిల్లాతో అనుబంధం ఉన్నవారే..

వరంగల్ కొత్త పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ 2012లో ములుగు ఏఎస్పీగా, వరంగల్ రూరల్ ఓఎస్‌డీగా కీలకంగా పని చేశారు. అనంతరం ఎల్బీ నగర్ డీసీపీగా, జగిత్యాల ఎస్పీగా విధులు నిర్‌హించ◌ారు. అదేవిధంగా వరంగల్ క్రైమ్ డీసీపీగా బి.జనార్ధన్, ఈస్ట్ జోన్ డీసీపీగా అంకిత్ కుమార్ నియమితులయ్యారు. అంకిత్‌కుమార్ శిక్షణ కాలంలో వరంగల్ కమిషనరేట్ పరిధిలో పని చేశారు. బి.జనార్ధన్ పోలీస్ శాఖలో ఎస్సైగా చేరినప్పటి నుంచి మొదలుకొని జిల్లాలో వివిధ హోదాల్లో పని చేసిన అనుభవం ఉంది. నిజామాబాద్ నూతన సీపీగా నియమితులైన సాయి చైతన్య ట్రైనీ ఐపీఎస్‌గా భూపాలపల్లి జిల్లా గణపురం పోలీస్ స్టేషన్‌లో పని చేశారు. ఆ తర్వాత కాటారం, ములుగు ఏఎస్పీగా కీలక బాధ్యతలు చేపట్టారు. కొద్దికాలం వరంగల్ ట్రాఫిక్ డీఎస్పీగా విధులు నిర్వహించారు.



వరంగల్ ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్




వరంగల్ క్రైమ్ డీసీపీ బి.జనార్ధన్



సాయి చైతన్య



కరీంనగర్ సీపీ గౌస్‌అలం




పెద్దపల్లి డీసీపీ కరుణాకర్

### తెలంగాణ క్యాడర్ నుంచి రిలీవ్ ..

ఏపీ క్యాడర్‌కు కేటాయించిన కరీంనగర్ సీపీ అభిషేక్ మహంతిని తెలంగాణ క్యాడర్ నుంచి రిలీవ్ చేశారు. సీనియర్ ఐపీఎస్ ఆఫీసర్ అనిల్ కుమార్‌ను పోలీస్ పర్సనల్ అడిషనల్ డీజీగా బదిలీ చేశారు. ఈ పోస్టులో అదనపు బాధ్యతల్లో కొనసాగుతున్న మహేశ్ భగవత్‌ను రిలీవ్ చేశారు. రామగుండం సీపీ శ్రీనివాసులును సీఐడీ ఐజీగా బదిలీ చేశారు. పెద్దపల్లి డీసీపీ చేతన మైలభూతలను ఉమెన్ సేఫ్టీ వింగ్ ఎస్పీగా బదిలీ చేశారు. కామారెడ్డి ఎస్పీ సింధుశర్మను ఇంటెలిజెన్స్ ఎస్పీగా ట్రాన్స్‌ఫర్ చేశారు. యాదాద్రి భువనగిరి డీసీపీ రజేశ్ చంద్రను కామారెడ్డి ఎస్పీగా నియమించారు. యాంటి నార్కొటిక్ బ్యూరో ఎస్పీ సాయి చైతన్యను నిజామాబాద్ సీపీగా నియమించారు.

### వరంగల్ ఈస్ట్ డీసీపీగా అంకిత్ కుమార్

ఆదిలాబాద్ ఎస్పీ గౌస్ ఆలంను కరీంనగర్ సీపీగా బదిలీ చేశారు. రాజన్న సిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహాజన్ ను ఆదిలాబాద్ ఎస్పీగా ట్రాన్స్‌ఫర్ చేశారు. సంగారెడ్డి ఎస్పీ చెన్నూరి రమేశ్‌ను యాంటి నార్కొటిక్ బ్యూరో ఎస్పీగా బదిలీ చేశారు. సెంట్రల్ జోన్ డీసీపీ అక్షాంశ్ యాదవ్‌ను యాదాద్రి భువనగిరి డీసీపీగా బదిలీ చేశారు. కొత్తగూడెం ఓఎస్‌డీ పరితోష్ పంకజ్ ను సంగారెడ్డి ఎస్పీగా ట్రాన్స్‌ఫర్ చేశారు. ములుగు ఓఎస్‌డీ మహేశ్ బాబాసాహెబ్ ను రాజన్న సిరిసిల్ల ఎస్పీగా నియమించారు. పోస్టింగ్ కోసం వెయిటింగ్ లో ఉన్న అంకిత్ కుమార్ సఖ్వార్‌ను వరంగల్ ఈస్ట్ డీసీపీగా, భాస్కర్‌ను మంచిర్యాల డీసీపీగా, శిల్పవల్లిని సెంట్రల్ జోన్ డీసీపీగా, నర్సింహాను సూర్యాపేట ఎస్పీగా, సాయిశేఖర్ ను ఎస్ఐబీ, ఇంటెలిజెన్స్ ఎస్పీగా, కరుణాకర్‌ను పెద్దపల్లి డీసీపీగా ట్రాన్స్‌ఫర్ చేశారు. రవీందర్ ను సీఐడీ ఎస్పీగా బదిలీ చేశారు.

# అవే కారణాలా ?

- ఉమ్మ డి జిల్లాలో సంచలనం సృష్టించిన ఇన్సిడెంట్లు
- నగరంలోనే ఇటీవల నాలుగు హత్యలు
- గ్రేటర్ పరిధిలో మితిమీరిన హత్యాయత్నాలు, చైన్‌స్నాచింగ్‌లు
- పోలీస్ బాస్ పనితీరు వైపే అన్ని వేళ్లు
- అంబర్ కిషోర్ ఝూ అడ్మినిస్ట్రేషన్‌పై విమర్శలు !
- సీపీ ట్రాన్స్‌ఫర్‌పై డిపార్ట్‌మెంట్‌లో చర్చ
- భూపాలపలి జిల్లాలోనూ ఆఫీసర్లపై వేటుకు అవకాశం !
- రాజలింగమూర్తి హత్య కేసు నేపథ్యంలో త్వరలోనే యాక్షన్‌కు ఛాన్స్ !



అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి: వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ బదిలీపై పోలీస్‌శాఖలో తీవ్ర చర్చ జరుగుతోంది. రాష్ట్రవ్యాప్తంగా బదిలీల్లో భాగంగా ఆయన్ను రామగుండం సీపీగా ట్రాన్స్‌ఫర్ చేశారు. వరంగల్ కొత్త సీపీగా సన్ ప్రీత్ సింగ్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అయితే.. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇటీవల వరుస ఘటనలే అంబర్ కిషోర్ ఝూ బదిలీకి కారణం అని తెలుస్తున్నది. కొంతకాలంగా కమిషనరేట్ పరిధిలో వరుస హత్యలు, హత్యాయత్నాలు, చైన్ స్నాచింగ్‌లు పెరిగిపోతున్నాయి. నగరం నడిబొడ్డున మూడు మర్డర్‌లు జరిగాయి. రాయపర్తిలో బ్యాంక్ చోరీలాంటి మరికొన్ని సంఘటనలు పోలీసుల నిఘా వైఫల్యాన్ని బయటపెట్టాయి. ఇటీవల భట్టుపల్లి వద్ద యువ వైద్యుడి హత్య సంచలనం రేపింది. దాడి సమాచారం అందిన వెంటనే స్పందించలేదని, పోలీసుల నిర్లక్ష్యం కారణంగానే డాక్టర్ ప్రాణాలు కోల్పోయాడన్న విమర్శలు వెల్లువెత్తాయి. వరుసగా జరుగుతున్న ఘటనలన్నీ పోలీసుల పని తీరుకు సవాల్‌గా మారాయి. ముఖ్యంగా సీపీ అంబర్ కిషోర్ ఝూ పనితీరును వేలెత్తి ఎత్తి చూపాయి. ఈక్రమంలోనే బదిలీవేటు పడిందని డిపార్ట్‌మెంట్‌లో డిస్కషన్ నడుస్తోంది. మరోపక్క రాష్ట్రవ్యాప్తంగా ప్రకంపనలు రేపిన భూపాలపల్లి జిల్లా కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త నాగవెల్లి రాజలింగమూర్తి హత్య కేసులోనూ కొందరు పోలీస్ ఆఫీసర్లపై వేటు ఖాయమనే టాక్ వినిపిస్తోంది.

### నేరాలు నిత్యకృత్యం

గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు 2023 అక్టోబర్ 13న అంబర్ కిషోర్ ఝూ వరంగల్ సీపీగా బాధ్యతలు స్వీకరించారు. లా అండ్ ఆర్డర్ విషయంలో మెతక వైఖరి అవలంభిస్తారనే అపవాదు ఉంది. వరుస హత్యలు, దాడులు, దోపిడీలకు కారణమిదే అన్న విమర్శలున్నాయి. ఈక్రమంలోనే ఇటీవల నగరంలో నేరాలు నిత్యకృత్యంగా మారాయి. గత డిసెంబర్‌లో రంగంపేట ప్రాంతంలో రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగి, కరీమాబాద్ ప్రాంతంలో బీహార్ కార్మికుడు, కాజీపేట మండలం అమ్మ వారిపేటలో వృద్ధురాలు, జనవరిలో హనుమకొండలో ఆటో డ్రైవర్ దారుణ హత్యకు గురయ్యారు. గ్రేటర్ వరంగల్ పరిధిలో ఇటీవల మూడు వేరు వేరు చోట్ల కత్తుల దాడులు కలకలం రేపాయి. పట్టపగలే దారుణాలు జరుగుతుండగా పోలీసు నిఘా వ్యవస్థపైనే ప్రశ్నలు తలెత్తాయి. ఈక్రమంలోనే తాజాగా.. బట్టుపల్లి రహదారిపై కారును ఆపి దుండగులు వైద్యుడిపై దాడి చేయడం, ప్రాణాలతో పోరాడి వైద్యుడు మరణించిన ఉదంతం రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపింది. వరుస ఘటనలు డిపార్ట్‌మెంట్‌కు సవాల్ విసిరాయి. ముఖ్యంగా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ అడ్మినిస్ట్రేషన్ వైఫల్యమంటూ విమర్శలు వెల్లువెత్తాయి.

అక్షర దర్బార్
voice of the people

# ఏప్రిల్ 27న వరంగల్‌లో భారీ బహిరంగ సభ

- బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయం
- పార్టీ ముఖ్య నేతలతో ఫాంహౌస్‌లో సమావేశం
- సంస్థాగత నిర్మా ణం, రజతోత్సవ వేడుకలపై కీలక చర్చలు
- సభా స్థలాన్ని పరిశీలించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



అక్షరదర్బార్, హైదరాబాద్: బీఆర్ఎస్ ఆవిర్భావం సందర్భంగా ఏప్రిల్ 27న వరంగల్‌లో లక్షలాది మందితో భారీ బహిరంగ సభ నిర్వహించాలని అధినేత కేసీఆర్ నిర్ణయించారు. సభ విజయవంతం కోసం నాయకులు కృషిచేయాలని దిశానిర్దేశం చేశారు. ఎర్రవల్లి ఫాంహౌజ్‌లో పార్టీ ముఖ్యనేతలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేసీఆర్ ఇవాళ సమావేశమయ్యారు. ఏప్రిల్ 27న బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం, పార్టీ సంస్థాగత నిర్మా ణం, రజతోత్సవ వేడుకలు, ఎమ్మెల్సీకి సంబంధించి అభ్యర్థి ఎంపిక, అలాగే బడ్జెట్ సమావేశాలపై చర్చించినట్లు తెలుస్తోంది. ఏప్రిల్ 27న జరిగే బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఈమేరకు వరంగల్‌లో భారీ బహిరంగ సభను నిర్వహించాలని సమావేశంలో కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. అదేవిధంగా స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో లీడర్లంతా ప్రజల మధ్య ఉండాలని, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని అధినేత దిశానిర్దేశం చేసినట్లు సమాచారం. ఈక్రమంలోనే బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ భారీ బహిరంగ సభ స్థలాన్ని బట్టుపల్లి వద్ద ఇవాళ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరిశీలించారు. ఆయన వెంట పలువురు బీఆర్ఎస్ నేతలు ఉన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానని..

## రూ.లక్షల్లో డబ్బు, బంగారం స్వాహా చేసిన నిందితుడి అరెస్టు

### బంగారు ఆభరణాలు, నగదు స్వాధీనం




**అక్షరదర్బార్, హనుమకొండ:** ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానని, నిట్ లాంటి కళాశాలలో సీటు ఇప్పిస్తున్నానని బాధితుల నుంచి రూ.లక్షల్లో డబ్బుతో పాటు బంగారు ఆభరణాలను స్వాహా చేసిన మోసగాడిని హనుమకొండ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. నిందితుడి నుంచి సుమారు రూ.5.10 లక్షల విలువ గల బంగారు ఆభరణాలతో పాటు రూ.2.68 లక్షల నగదు, మూడు సెల్‌ఫోన్లను, ఐడీఎఫ్సీ డెబిట్ కార్డుని స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్టుకు సంబంధించి హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి వివరాలను వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కడప జిల్లాకాశీరపునాయునిపల్లి మండలం ఇందుకూరు కొత్తపల్లి గ్రామానికి చెందిన నిందితుడు కొమ్మ వివేకానందరెడ్డి అలియాస్ కిషోర్ రెడ్డి (37) కొద్ది కాలం ప్రైవేట్ టీచర్‌గా పనిచేస్తూ వచ్చిన జీతం డబ్బు తన జల్సాలకు ఖర్చు కావడంతో తన తోటి ఉపాధ్యాయులతో స్నేహంగా మంచివాడిగా నటిస్తూనే వారి వద్ద త్వరలోనే తిరిగి ఇస్తానని డబ్బులు, బంగారు నగలను తీసుకొని వారికి తిరిగి ఇవ్వకుండా సహోద్యోగులను మోసం చేశాడు. ఈ సంఘటనలలో అంధ్రప్రదేశ్‌లో మూడు కేసులు నమోదు కావడంతో నిందితుడు రెండు నెలలు జైలు జీవితం గడిపిన అనంతరం తన మకాం హన్మకొండకు మార్చాడు. ఇక్కడ నిందితుడు కొత్త పేరుతో ఓ ప్రైవేట్ స్కూల్‌లో టీచర్‌గా పనిచేస్తూనే మంచివాడిగా గుర్తింపు తెచ్చుకున్నాక కొద్ది రోజుల అనంతరం అందులో పనిచేసే మరో మహిళా ఉపాధ్యాయురాలిని పరిచయం చేసుకొన్నాడు. తనకు వరంగల్ ఎన్ఐటిలో పరిచయస్తులు వున్నారని, ల్యాబ్ అసిస్టెంట్ ఉద్యోగం ఇప్పిస్తానని సదరు మహిళా ఉపాధ్యాయురాలిని నమ్మించి ఆమెవద్ద రూ.ఎనిమిది లక్షలతో పాటు ఆమె కొడుకుకు ఎన్ఐటిలో సీటు ఇప్పిస్తానని 60 గ్రాముల బంగారు ఆభరణాలు తీసుకుని మకాం మార్చాడు. ఇదే రీతిలో నిందితుడు పేరు మార్చుకొని మరో ముగ్గురు బాధితుల నుంచి ఇదే తరహాలో ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసానికి పాల్పడినట్లు పోలీసులకు బాధితులు ఫిర్యాదు చేశారు. నిందితుడు మోసం చేసి దోచుకున్న సొమ్ము తో జల్సాలు చేయడంతో పాటు ఇంటి గృహోపకరణాలు, బంగారు ఆభరణాలు చేయించుకున్నాడు. ఈ రోజు తాను నివాసం వుంటున్న కిరాయి ఇంటినుంచి సామాను తరలిస్తుండగా పోలీసులు నిందితుడి పట్టుకొని విచారించగా పాల్పడిన నేరాన్ని అంగీకరించాడు. నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన హన్మకొండ పోలీస్, టాస్క్ ఫోర్స్ సిబ్బందిని ఏసీపీ అభినందించారు. ఈ సందర్భంగా కొత్తగా జాయిన్ అయ్యే టీచర్ల పూర్తి వివరాలు, వారు ఎక్కడ పని చేసి వచ్చారో, వారిపై ఏమైనా కేసులు ఉన్నాయో విచారించిన తర్వాతే స్కూలులో జాయిన్ చేసుకోవాలని ఏసీపీ సూచించారు.

# తల్లిని చంపిన తనయుడు

## హనుమకొండ జిల్లాలో దారుణం

అక్షరదర్బార్, హనుమకొండ: హనుమకొండ జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. ఎల్కతుర్తి మండలంలోని వీరనారాయణపూర్ గ్రామంలో ఓ వ్యక్తి తన తల్లిని కడతేర్చినట్లు తెలిసింది. కుటుంబ తగాదాలతో శుక్రవారం తల్లిని కొడుకు గొడ్డలితో నరికి చంపినట్లు సమాచారం. ఎల్కతుర్తి పోలీసులు సంఘటన స్థలాన్ని సందర్శించినట్లు తెలిసింది.

## ప్రత్యేక అధికారిగా విజయభాస్కర్



అక్షరదర్బార్, పరకాల: పరకాల మండల ప్రత్యేక అధికారిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న డాక్టర్ కె వెంకటనారాయణ జాయింట్ డైరక్టర్ గా పదోన్నతిపై ఖమ్మ ం జిల్లాకు వెళ్ళినందున ఆయన స్థానంలో జిల్లా పశు వైద్యాధికారిగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ కె విజయభాస్కర్ పరకాల మండల ప్రత్యేక అధికారిగా శుక్రవారం విధుల్లో చేరారు. ఈ సందర్భంగా విజయభాస్కర్ మాట్లాడుతూ మండలంలో ఏలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకు రావాలని, సాధ్యమైనంత వరకు వాటి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు, పర్యవేక్షకులు సీహెచ్ శైలశ్రీ ఆయనకు స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు.

# రేపు అఖిలపక్ష భేటీ

## ప్రజాభవన్‌లో కీలక సమావేశం

### బండి సంజయ్, కిషన్‌రెడ్డికి భట్టి ఫోన్..

అక్షరదర్బార్, హైదరాబాద్: ప్రజాభవన్‌లో రేపు ఉదయం 11 గంటలకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన అన్ని పార్టీల సమావేశం జరగనుంది. కేంద్ర ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్న అంశాలపై ఈ భేటీలో చర్చించనున్నారు. ఎంపీల సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరుకానున్నారు. ఈ మేరకు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌తో రాష్ట్రంలోని అందరు ఎంపీలకు భట్టి విక్రమార్క స్వయంగా ఫోన్ చేసి సమావేశానికి ఆహ్వానించారు. కేంద్ర ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్న అంశాలపై ఒత్తిడి తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి... ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులను కలిసి మూసీ పునరుజ్జీవనం, మెట్రో విస్తరణ, ఆర్ఆర్ఆర్ తదితర అంశాలపై విన్నవించారు. నిధులు, అనుమతుల కోసం ప్రధాని, మంత్రులను కలిసి వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ సరైన స్పందన రావడం లేదని ప్రభుత్వం అసంతృప్తితో ఉంది. దీంతో పెండింగ్ ప్రాజెక్టులకు నిధుల సాధనకు పార్లమెంట్‌లో ఎంపీలు ప్రస్తావించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యూహరచన చేస్తోంది. ఇందులో భాగంగా ప్రజాభవన్‌లో శనివారం అన్ని పార్టీల ఎంపీలతో సమావేశం నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు.

# నిరుద్యోగులకు గుడ్‌న్యూస్

## గ్రూప్స్ ఫలితాల షెడ్యూల్ ప్రకటించిన టీజీపీఎస్సీ

అక్షరదర్బార్, హైదరాబాద్: టీజీపీఎస్సీ గ్రూప్స్ ఫలితాల షెడ్యూల్‌ను ప్రకటించింది. మార్చి 10న గ్రూప్–1 ప్రొవిజన్ మార్కులు విడుదల చేయనుంది. 11న గ్రూప్ –2 జనరల్ ర్యాంకింగ్ జాబితాను రిలీజ్ చేయనుంది. మార్చి 14న గ్రూప్ 3 జనరల్ ర్యాంకింగ్ జాబితాను విడుదల చేయనుంది. అలాగే మార్చి 17న హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్, 19న ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ ఫలితాలు విడుదల చేయనుంది.

## కష్టపడ్డ కాంగ్రెస్ కార్యకర్తకు అండగా ఉంటా

అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి, నా గెలుపు కొరకు కష్టపడ్డ ప్రతీ ఒక్క కార్యకర్తకు అండగా ఉంటానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భూపాలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామచంద్రయ్య అధ్యక్షతన నిర్వహించిన మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు.